
Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 152 | బుధవారం 12 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

IRS PUBLICATIONS
irspublications12@gmail.com




## ఢిల్లీ పేలుళ్లపై దర్యాప్తు ముమ్మరం

- కేసు ఎన్‌ఐఏకి అప్పగింత
- అదుపులో ముగ్గురు వైద్యులు



**న్యూఢిల్లీ, సూర్యవాస్తవం:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్ళ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ వివిధ ప్రాంతాల్లో ముగ్గురు వైద్యులను అదుపులోకి తీసుకుంది. పేలుడు జరిగిన కారులోని వ్యక్తిని పుల్వామా నివాసి డాక్టర్ ఉమర్‌గా భావిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఢిల్లీ పోలీసులు యుఎపిఎ కింద, పేలుళ్ళ చట్టం కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంతో దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ)కు అప్పగించారు. కాగా నిన్నటి ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరుకుంది. ఢిల్లీలోని వివిధ ఆసుపత్రుల వద్ద బాధితుల బంధువుల రోదనలతో పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. బూటన్ రాజు జన్మదిన సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేలుళ్ల ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దారుణానికి బాధ్యులైన వారిని, కుట్ర పన్నిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ - మిగతా 2లో..

# తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు

- కేంద్ర బృందాన్ని కోరిన సిఎం చంద్రబాబు నాయుడు
- 10 లక్షల మంది తుపాన్‌తో ఇబ్బందులు పడ్డారని వివరణ

**అమరావతి సూర్యవాస్తవం:** రాష్ట్రానికి మొంథా తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి 2,622 కోట్ల రూపాయలు తక్షణ సాయంగా మంజూరు చేసేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను నష్టంపై రాష్ట్రానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయి పరిశీలనలు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించినట్లు సిఎంకు బృంద నాయకులు పాసుమీ బసు వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ నష్టంపై త్వరితగతిన నివేదికను కేంద్రానికి ఇచ్చి, ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కోరారు. రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు కావాల్సి వస్తుందని చెప్పారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు



దెబ్బతిన్నాయని మొత్తంగా రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టం - మిగతా 2లో..



## ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం : మోడీ


**భూటాన్, సూర్యవాస్తవం**

సోమవారం ఢిల్లీలో జరిగిన ఘోరమైన కారు పేలుడు వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామని మంగళవారం మోడీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మోడీ అన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ భూటాన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ.. 'ఈరోజు, ఇక్కడికి నేను చాలా బరువైన హృదయంతో వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన దారుణ సంఘటన అందరినీ తీవ్ర బాధకు గురిచేసింది. బాధిత కుటుంబాల బాధ నేను అర్థం చేసుకోగలను. బాధిత కుటుంబాల పట్ల యావత్ దేశం నిలుస్తుంది. నిన్న రాత్రి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నేను సంప్రదించాను. దర్యాప్తు సంస్థలు ఈ కుట్రను ఛేదిస్తాయి. దీని వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టబోము. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతాము' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై చాలా వేగంగా, క్షుణ్ణంగా దర్యాప్తు

## ధాన్యం విక్రయించిన 24 గంటల్లో సొమ్ము

- ఏలూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**చింతలపూడి, సూర్యవాస్తవం:** కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోపు బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి ఎఎంసి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 34 లక్షల మెట్రిక్ టన్నుల - మిగతా 2లో..



## బీహార్‌లో ముగిసిన పోలింగ్

- రెండో దశలో 67 శాతానికి పైగా ఓటింగ్
- 14న ఫలితాలు

**పాట్నా, సూర్యవాస్తవం:** బీహార్ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన పోలింగ్ ఘట్టం ముగిసింది. ఈ ఎన్నికల్లో చివరి, రెండో దశ పోలింగ్ మంగళవారం జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ - మిగతా 2లో..



## అక్షరయోధునికి కడసారి వీడ్కోలు



**ఘట్‌కేసర్, సూర్యవాస్తవం:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం మధ్య అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మేడ్చల్‌- మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనున్న స్మృతివనంలో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా - మిగతా 2లో..

## కేంద్రం ఏ పాలసీ తెచ్చినా .. మొదట అమలు రాష్ట్రంలోనే

- కనిగిరి ఎంఎస్‌ఎంఇ పార్కు ప్రారంభ సభలో చంద్రబాబు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కులు ప్రారంభం

**ఒంగోలు, సూర్యవాస్తవం:** 'కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఎపినే. ప్రధాని మోడీ ఏది మొదలుపెట్టినా మన రాష్ట్రంలో తక్షణం అమలు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్‌ఎంఇ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్‌ఎంఇ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. - మిగతా 2లో..



## ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్నవారిని

# చట్టం ముందు నిలబెడతాం : మోడీ

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టము. దర్యాప్తుకు సంబంధించిన సమాచారాన్ని త్వరలో బహిరంగంగా వెల్లడిస్తాము అని ఆయన అన్నారు. మృతుల పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బీహార్‌లో ముగిసిన పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

సాయంతం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 67 శాతానికి పైగా ఓటింగ్ నమోదయింది. 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ రెండో దశ జరిగింది. మొత్తం 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలవగా దాదాపు 3 కోట్ల 70 లక్షల మంది ఓటర్లు ఈ రెండో దశలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) సమాచారం ప్రకారం 45,399 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్‌ను నిర్వహించారు. ఇందులో 5,326 బూత్‌లు పట్టణ ప్రాంతంలోనూ, 40,073 గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్నాయి. మగధ్, మిధిలాంచల్, సీమాంచల్, సహబాద్, తిర్హత్ ప్రాంతాల్లో ఈ రెండో జరిగింది. బీహార్‌లో తొలి దశ ఈ నెల 6న జరిగింది. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్‌ను నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో అత్యధికంగా 64.66 శాతం ఓటింగ్ నమోదయింది.

కాగా ఓటింగ్ ముగిసిన అనంతరం వివిధ సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి అత్యధిక స్థానాలు వస్తాయని జోస్యం చెప్పాయి. ఆ కూటమికి సగటున 133 నుంచి 150 స్థానాలు వరకు వస్తాయని పేర్కొన్నాయి. అలాగే ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన వేదిక 'మహాగట్బంధన్'కు 80 నుంచి 105 స్థానాలకు వరకు వచ్చే వీలుందని పేర్కొన్నాయి. కాగా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ 10 శాతం ఓట్లు సాధించే అవకాశముందని, కానీ 5 స్థానాల లోపే ఆ పార్టీ పరిమితం కానున్నట్లు వెల్లడించాయి. జర్నో మిర్రర్ అనే సంస్థ మాత్రం మహాఘట్ బంధన్‌కు అత్యధిక స్థానాలు వస్తాయని అంచనా వేసింది. అధికారికంగా ఓట్ల లెక్కింపు, ఫలితాలు ఈ నెల 14న వెల్లడిస్తారు.

# ధాన్యం విక్రయించిన 24 గంటల్లో సొమ్ము

(మొదటిపేజీ తరువాయి)



ధాన్యం కొనుగోలు చేశామని, ఈ ఏడాది 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నామని తెలిపారు. ఉదయం పది గంటలకు మిల్లు వద్దకు వెళ్లి ట్రక్ షీట్ జనరేట్ చేస్తే మధ్యాహ్నం ఒంటి గంటకు నగదు జమవుతుందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా వాట్సాప్ నంబర్ అందుబాటులోకి తీసుకొచ్చామని, 7337359753 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే రైతులకు దగ్గరలో ఉన్న మూడు మిల్లులు, ఎన్ని బస్తాలు? ఏ సమయానికి తీసుకువెళ్లాలి? అనే వివరాలు చూపిస్తుందన్నారు. ద్వారకా తిరుమలలో రూ.210 కోట్లతో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని, 300 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొత్తగా ఆయిల్ తయారు చేస్తున్నామని, దాని నుంచి చాక్లెట్, ఐస్‌క్రీమ్ వంటివి తయారు చేస్తున్నట్లు వివరించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న, అగ్రికల్చర్, సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

# తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)



అంచనాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లో 3,109 గ్రామాలు మొంథా తుపానుకు ప్రభావితమయ్యాయని వివరించారు. దాదాపు 10 లక్షల మంది తుపానుతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. 1.11 లక్షల కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారని చెప్పారు. 3.36 లక్షల కుటుంబాలకు రూ.3000 చొప్పున సాయం అందించామని చెప్పారు.

**సముద్ర కోత నివారణకు నిధులు**

తూర్పుకోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ తరచూ తుపాన్ల సమయంలో ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా నష్టాన్ని నివారించలేకపోతున్నామని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సముద్రపునీరు, వాగుల నుండి వచ్చే ఆకస్మిక వరదల వల్ల పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతింటున్నాయని వివరించారు. తీర ప్రాంతాల్లో వేర్వేరు చోట్ల కోతలను నివారించేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు నిధులిచ్చేలా చూడాలని కోరారు. కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపుకోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు అవసరముందని, వాటిని కేటాయించాలని కోరారు. అలాగే పిడుగుల హెచ్చరికల వ్యవస్థకు రూ.11.77 కోట్లు, అగ్నిప్రమాదాల నివారణవ్యవస్థల ఏర్పాటుకు రూ.18.48 కోట్లు ఇప్పించాలని సూచించారు. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశు సంవర్ధకం, చేనేతరంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్లు కేంద్ర ప్రభుత్వ బృందానికి ఇచ్చిన నివేదికలో పేర్కొంది.

**కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీ**

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కలిశారు. వీరిద్దరి మధ్య రాష్ట్రంలోని వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్‌తో పాటు పలు అంశాలపై గంటపాటు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల మొంథా తుపాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి సిఎం వివరించారు. మైనర్ ఇరిగేషన్ కింద సాగుచేసే రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు. పిఎం-ఆర్‌కె వివై-పిడిఎంసి స్కీమ్ కింద అదనపు నిధులు కేటాయించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ.695 కోట్లు ఇవ్వాలని కోరారు.

## కేంద్రం ఏ పాలసీ తెచ్చినా ..

# మొదట అమలు రాష్ట్రంలోనే

పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1,597 ఎంఎస్ఎంఇ సంస్థలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఒయులు పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయని, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని చంద్రబాబు వివరించారు. 'నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి రెండు లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఇ పార్కులను ప్రారంభిస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుదుత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రంలో సెమీ కండక్టర్ పరిశ్రమ కూడా త్వరలో ఏర్పాటవుతుంది. 14, 15వ తేదీల్లో విశాఖలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఒయులు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా ఎనిమిది లక్షలకుపైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది' అని తెలిపారు.

**గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి**

గత ప్రభుతంలో రాష్ట్రంలోని పరిశ్రమలు మూతపడ్డాయని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. విశాఖకు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోందని, ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసమని పేర్కొన్నారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం**

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి అని, రైతులు ఎఫ్‌పిఒలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలని సూచించారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవల రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలన్నారు. ఎంఎస్ఎంఇల ద్వారానే ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామని తెలిపారు. కర్నూలు తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివద్ధి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బిపిసిఎల్ లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తామని, అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు.

**వచ్చే ఏడాది 'వెలిగొండ' నీరు**

2026లో వెలిగొండ పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తామని సిఎం ప్రకటించారు. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయిందన్నారు. శ్రీశైలం నుంచే కాదు. గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎపిఐఐసి చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అక్షరయోధునికి

# కడసారి వీడ్కోలు

ప్రతినిధులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షర యోధునికి కడసారి వీడ్కోలు పలికారు. అందెశ్రీ పాడెను ముఖ్యమంత్రి, పలువురు మోశారు. అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతిచెందగా, ఆయన అంతిమ యాత్ర మంగళవారం లాలాపేట జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ మున్సిపాల్టీలోని ఎన్ఎస్‌పీ నగర్‌లో అందెశ్రీ నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి వరకు సాగింది. అంబేద్కర్ కూడలి వద్ద రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న స్మృతి వనం వరకు అంతిమయాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు దహనసంస్కారాలు నిర్వహించారు.

**అందె శ్రీ పేరుతో స్మృతి వనం ఏర్పాటు : సీఎం రేవంత్‌రెడ్డి**

ప్రముఖ కవి, రచయిత అందె శ్రీని కోల్పోవడం తెలంగాణకు తీరని నష్టమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందె శ్రీ అంత్యక్రియల్లో పాల్గొన్న అనంతరం సీఎం మాట్లాడారు. తన గళాన్ని, కలాన్ని తెలంగాణ సమాజానికే అంకితమిచ్చిన అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అందెశ్రీ పేరుతో స్మృతివనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందనీ, ఈ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఈ పాటను పాఠ్యాంశంలో చేర్చేందుకు మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే, ఆయన పాటల సంకలనం "నిప్పుల వాగు" ఒక భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా తెలంగాణ సమస్యలపై పోరాడే వారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. 20వేల నిప్పుల వాగు పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతి లైబ్రరీలో అందుబాటులో ఉంచు తామన్నారు. ఆయన రచనలను లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామనీ అన్నారు.

# సంపాదకీయం

## ఎన్నాళ్లీ మారణహోమం

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో బాంబు పేలుళు జరిగాయి. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర గేట్ -1 వద్ద పార్కింగ్ చేసిన ఓ కారులో పేలుళ్ళు జరిగాయి. ఈ ఘటనలో ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న దుకాణాల తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయి. ఈఘటన జరిగిన తర్వాత బాంబ్ స్క్వాడ్ బృందాలతో ఘటన స్థలానికి చేరుకున్నారు. దర్యాప్తు మొదలు పెట్టారు. మొదట్లో ఈ ఘటనలో ఒకరు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత చనిపోయిన వారి సంఖ్య ఎనిమిదికి పెరిగింది. పేలుడు ఘటనలో 8 మంది దుర్మరణం చెందారు. పేలుడు వల్ల 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారి శరీరాలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. గాయపడిన వారిని ఎల్ఎన్‌జీపీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో చాలావరకు వాహనాలు ధ్వంసమైనట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలో దర్యాప్తు బృందాలు విచారణ మొదలుపెట్టాయి. ఈ పేలుడు వెనక ఉగ్ర ఉందేమోనన్న కోణంలో దర్యాప్తును మొదలు పెట్టాయి. ఆదివారం యాంటీ టెర్రరిజం స్క్వాడ్ విస్తృతంగా దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఉగ్ర మూలాలు ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేసింది. వారిని అరెస్టుచేసిన తర్వాత ఒకరోజు వ్యవధిలో ఈ ఘటన జరగడం విశేషం. ఉగ్రవాదులు మనదేశంలో దాడులు జరపడానికి కుట్రలు పన్నారని యాంటీ టెర్రరిజం స్క్వాడ్ దర్యాప్తులో తేలింది. పలు ప్రాంతాలలో ఉగ్రవాదులను దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇది జరిగిన ఒకరోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటు చేసుకుంది. దీనివెనుక ఉగ్రవాదులున్నారని దర్యాప్తు బృందం అధికారులు అనుమానిస్తున్నారు. లోతుగా దర్యాప్తు మొదలుపెట్టారు. మన దేశంలో గడిచిన వారం రోజుల వ్యవధిలో ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో నలుగురు డాక్టర్లు అరెస్టు అయ్యారు.. వీరి వద్ద నుంచి పోలీసులు ఏకంగా 2900 వందల కిలోల పేలుడు పదార్థాలను, రైఫిళ్ళు, పిస్టల్స్, రిసిన్, అమోనియం నైట్రేట్ వంటి విష పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.. ఈ పరిణామం జరిగిన గంటల వ్యవధిలోనే ఢిల్లీలో భారీ పేలుడు చోటుచేసుకుంది.వాస్తవానికి ఈ పేలుడు అనేక సంచలన విషయాలను బయటపెట్టింది. ఉగ్రవాద వ్యతిరేక బృందం నలుగు డాక్టర్లను అరెస్ట్ చేసిన తర్వాత.. ఉగ్ర కుట్ర బయటపడింది. ఢిల్లీ ప్రాంతంలోని ఫరీదాబాద్ లో ఆల్ ఫలాయ్ యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆదిల్ అహ్మద్ రధర్, గుజరాత్ లోని డాక్టర్ అహమ్మద్ మోహియుద్దీన్ సయ్యద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర చెందిన మహిళ డాక్టర్ ను ఉగ్రవాద వ్యతిరేక పోలీసుల బృందం అరెస్ట్ చేసింది.. జమ్ము కాశ్మీర్, ఫరీదాబాద్ ప్రాంతాలలో పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు.. ఇందులో ఏకంగా నలుగురు పట్టు పడ్డారు. సమాజంలో వీరిని ఎవరు కూడా అనుమానించరనే ఉద్దేశంతోనే ఉగ్రవాద సంస్థలకు నిత్యం అందుబాటులో ఉండేవారు. దేశవ్యాప్తంగా దాడులకు ప్రణాళిక రూపొందించారు.అరెస్ట్ అయిన వైద్యులు జైషే ఏ మహమ్మద్, అన్సార్ గజ్వతుల్ హింద్ అనే ఉగ్రవాద సంస్థల తో సంబంధం ఉన్నట్టు విచారణలో తేలింది. డాక్టర్ కాబట్టి ఎవరూ అనుమానించరనే ఉద్దేశంతోనే వీరు ఉగ్రవాద సంస్థలకు టచ్ లో ఉండేవారని తెలుస్తోంది. ఇక అరెస్టు అయిన వారిలో ఇద్దరు డాక్టర్లు 2018 -2021 కాలంలో భారత భద్రతా దళాల దాడిలో గాయపడిన ఉగ్రవాదులకు చికిత్స అందించారని తెలుస్తోంది.. ఇక ఇదే క్రమంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ మాడ్యూల్ మొత్తాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కూడా ఉగ్రదాడి అని అనుమానాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో.. ఈ నలుగురు పట్టుబడ్డారు.దేశ రాజధానిలో పేలుడు జరిగిన నేపథ్యంలో ఈ ఘటన సంచలనంగా మారింది.సరిగ్గా ఆదివారం ఆముదంతో విషయం తయారు చేసే వందల మందిని చంపడానికి కుట్ర చేసిన హైదరాబాద్ ఉగ్రవాది సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్, మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ ఘటన జరిగిన ఒక రోజు వ్యవధిలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం. ఆముదం గింజలను ప్రాసెస్ చేసి.. మిగిలిపోయిన వ్యర్థాలతో అత్యంత ప్రమాదకరమైన రైసిన్ అనే విష రసాయనాన్ని తయారు చేశారు. ఈ వ్యవహారం దర్యాప్తు బృందం అధికారుల విచారణలో తేలింది.గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఇటీవల ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరు దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర చేశారని భద్రతా అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్తాన్ కుట్రలు చేస్తోందని పేర్కొన్నాయి. అందులో భాగంగా భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో.. ఉగ్ర స్థావరాలు, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపాయి. భారత సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర నివాసాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్ర స్థావరాల ఏర్పాటు మరింత వేగవంతమైనట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఉగ్రవాద ట్రైనింగ్ తీసుకునే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నాయని తెలిపాయి. కాగా, ఇటీవల బంగ్లా, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద అనుమానితులను భద్రతా సంస్థలు అరెస్ట్ చేశాయి. ఈ నేపథ్యంలో ఈ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే భారత సరిహద్దు ప్రాంతాల్లో భద్రత పెంచినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా బంగ్లా, నేపాల్‌లలో విదేశీ నిధులతో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా ఇంటెలిజెన్స్ వర్గాలు నిఘా పెట్టినట్లు తెలిపాయి.లష్కరే తొయిబా, జైషే మహమ్మద్‌లు సమన్వయ దాడులకు సిద్ధమవుతోన్నట్టు ఇటీవల నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ఉగ్రవాద సంస్థలు చొరబాట్లు, గూఢచర్యం, సరిహద్దు లాజిస్టిక్స్ కార్యకలాపాలను గణనీయంగా పెంచాయని వెల్లడించాయి. తాజాగా మళ్లీ.. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించడం గమనార్హం. అల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నాయి. అందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతరం ఉగ్రవాదుల వలసలు కొనసాగుతున్నాయని తెలిపాయి. అయితే ఆ ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణానికి టర్కీ (తుర్కియే) నుంచి నిధులు అందుతున్నట్లు నిఘా సంస్థలు గుర్తించినట్లు తెలుస్తోంది.గతేడాది మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు అయింది. అప్పటి నుంచి భారత్ వ్యతిరేక శక్తులకు బంగ్లా వేదికగా మారింది. మహమ్మద్ యూనస్ సారథ్యంలో ఈ వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నాయి. దీంతో పాకిస్తాన్ ఉగ్రవాదులకు బంగ్లాదేశ్ కొత్త గమ్యస్థానంగా మారిపోయింది. ఇటీవల భారత్‌కు చెక్ పెట్టేలా పాకిస్తాన్ మాస్టర్ ప్లాన్ వేసింది. బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తుల దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించిన కొన్ని రోజులకే.. తన కరాచీ పోర్ట్‌ను వినియోగించుకునేందుకు బంగ్లాదేశ్‌కు పాకిస్తాన్ బంపరాఫర్ ఇచ్చింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత జరిగిన ఉమ్మడి ఆర్థిక కమిషన్ సమావేశంలో ఇరు దేశాలు ఈ నిర్ణయానికి వచ్చాయి.

# 35 శాతం ఎమ్మెల్యేలు గీత దాటేసారా

**విజయవాడ, సూర్య వాస్తవం నవంబర్ 11:** తెలుగుదేశం పార్టీ నలభై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలో క్రమశిక్షణ కట్టు తప్పుతుంది. కొత్త వాళ్లను ఎంపిక చేయడం తాను చేసిన తప్పా? అన్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లో కొంత మాత్రమే నిజముంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలోనూ ఎన్టీఆర్ ఎందరో కొత్త వాళ్లకు రాజకీయంగా అవకాశం కల్పించారు. అప్పుడు కూడా పార్టీ లైన్ ఎవరూ దాటే ప్రయత్నం చేయలేదు. 1995లో చంద్రబాబు పార్టీని తన చేతుల్లోకి తీసుకున్న తర్వాత కూడా తటస్థులంటూ కొత్త వారికి టిక్కెట్లు ఇవ్వడం జరిగాయి. ఆ ప్రయోగమూ విఫలం కాలేదు. కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎమ్మెల్యేలు అందులోనూ కొత్తగా మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే కట్టుతప్పుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ క్రమశిక్షణ చర్యలను తీసుకునే పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం లేదన్నది వాస్తవం. కొలికపూడి శ్రీనివాసరావు నుంచి మొదలుపెడితే ఎవరూ ఏమీ తక్కువ కాదన్నట్లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, తంబళ్లపల్లి ఇన్ ఛార్జి జయప్రకాష్ రెడ్డి ఇలా ఒక్కరు కాదు.. అనేక మంది యువ ఎమ్మెల్యేలు అనేక వివాదాల్లో వరసగా చిక్కుకుంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడంతో వాటిని సంపాదించుకునేందుకు తపన పడే వారి సంఖ్య ఎక్కువగా కననపడుతుంది. అందులోనూ ఇసుక, మద్యం వంటి అంశాల్లోనూ ఎమ్మెల్యేల జోక్యం ఉండటంతో అధినాయకత్వానికి తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. వారిని ఆపడం ఎలాగో తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి కూడా అంతు చిక్కని సమస్యగా మారింది. అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సయితం ఏమీ చేయలని పరిస్థితుల్లో ఉన్నారు.. ఇక తాజాగా 48 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లోనూ పాల్గొనడం లేదంటే ఏ రేంజ్ లో వారి ధిక్కార స్వరం వినిపపడుతుందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నడూ లేనిది తెలుగుదేశం పార్టీలో ఇలాంటి పరిస్థితి రావడానికి నాయకత్వం యాభై శాతం కారణమయితే.. ఎన్నికల్లో పెరిగిపోయిన విపరీతమైన ఖర్చు కూడా మరొక కారణంగా చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నా 48మంది ఎమ్మెల్యేలు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే నాయకత్వాన్ని కేర్ చేయకపోవడమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఇది రానున్న ప్రమాదానికి సంకేతాలుగానేన చెప్పాలి. ఉన్న 135 ఎమ్మెల్యేల్లో 48 మంది ఎమ్మెల్యేలంటే 38 శాతం అస్సలు ప్రభుత్వాన్ని పార్టీని పట్టించుకోలేదనే భావించాలి. వీరంతా సొంత పనులు, వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు. టీడీపీకి నిజంగా ఇది వేకప్ కాల్. దీని నుంచి బయట పడకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం అని నాన్చకుండా సీరియస్ యాక్షన్ దిగాలని పార్టీ క్యాడర్ కోరుకుంటుంది.

**సరైనా సమయంలో సరైన నిర్ణయం**

తిరువూరు వివాదంలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చింది. ఇది ఊహించని విషయమేమీ కాదు. కొలికపూడికి వివాదమూ కొత్తేమీ కాదు. గతంలో అనేక వివాదాల్లో చిక్కుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. చంద్రబాబు హెచ్చరికలంటే ఆయనను దగ్గర నుంచి చూసిన వారికి అందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడు హెచ్చరికల కంటే రాజకీయ భవిష్యత్ పైనే ఎక్కువగా హిత బోధ చేయడం అలవాటు. అందుకే కొలికపూడి పెద్దగా పట్టించుకోలేదన్న టాక్ కూడా పార్టీలో వినిపిస్తుంది. అయితే క్రమశిక్షణ కమిటీ ఈ వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చినా ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది వాస్తవం... పోలింగ్ పెరిగితే ఎవరికి లాభం? ఇంకా మూడేళ్ల సమయం... శాసనసభ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేయడం వేరు. కానీ కొలికపూడి రూటు వేరు. ఆ సంగతి పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కొలికపూడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే మూడేళ్ల పాటు తలనొప్పులు భరించాల్సి ఉంటుంది. అసెంబ్లీలోనూ, బయటా ఆయన వ్యవహార శైలి మారుతుంది. ఆయనను అడ్డుకునే పరిస్థితి ఎవరూ చేయరు. కొలికపూడి శ్రీనివాసరావును సామాజిక వర్గంలో చూడకపోయినా, ఆయన రాజకీయాలను లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి అని తెలుసు. ఆయన టీడీపీలో ప్రతి రోజూ ఏదో ధౌంజడ్ వాలాను పేలుస్తూ వెళతాడు. అసలు విషయాలు పక్కదారి పట్టి కొలికపూడి హైలెట్ అయ్యే అవకాశాలున్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని చెప్పడం వెనక కూడా ఇదే కారణం. వచ్చే ఎన్నికల వరకూ ఓపిగ్గా కొలికపూడి శ్రీనివాసరావును భరించడం తప్ప మరో మార్గం చంద్రబాబుకు లేదు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా కొలికపూడికి టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. ఆ విషయం కొలికపూడికి కూడా అర్థమయి ఉంటుంది. కానీ ఈ మూడేళ్ల పాటు ఆయనపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకుంటేనే ఇద్దరికీ ఉత్తమం అన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. దూకుడా అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటే ఇక కొలికపూడి వేసే సర్జికల్ స్ట్రయిక్స్ ను నిత్యం భరించాల్సి వస్తుంది. అంత సాహసం పార్టీ నాయకత్వం చేయకపోవచ్చు. కాబట్టి కొలికపూడి శ్రీనివాసరావుపై ఇప్పట్లో చర్యలు తీసుకోరన్నది వాస్తవం. అదే సమయంలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వరన్నది కూడా అంతే నిజం. అందుకోసమే చంద్రబాబు బహుశా ఆ డైలాగ్ వాడి ఉంటారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?


## రైల్వే స్టేషన్లలో భద్రతా తనిఖీలు

**సికింద్రాబాద్, సూర్య వాస్తవం నవంబర్ 11:** ఢిల్లీలో కారులో బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోని ప్లాట్ ఫామ్ లు, కార్ల పార్కింగ్ తో పాటు రైళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్పిఎఫ్ బాంబు డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులను ప్రధాన ద్వారం వద్ద విస్తృతంగా తనిఖీ చేసిన అనంతరం లోపలికి అనుమతిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ భద్రత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. జూబ్లీ బస్ స్టేషన్ లో మారేడుపల్లి పోలీసులు తనిఖీలు చేపట్టారు. బస్సులతోపాటు ప్లాట్ ఫామ్ లపై ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## పూర్వ విద్యార్థుల దాతృత్వం

- పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

**గోరంట్ల, సూర్య వాస్తవం నవంబర్ 11:** సొంత ఊరిలోని పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమవంతుగా అభివృద్ధికి మరియు విద్యార్థుల సౌకర్యార్థం సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో పూర్వపూ విద్యార్థులు కలసి గోరంట్ల మండలంలోని వానవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్లాంట్ ను వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు,త్రాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో పూర్వ విద్యార్థుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అందరూ కలిసి వాటర్ ప్లాంట్ ను అందజేశారు, దీంతో మంగళవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ రామాంజనేయులు, వైస్ చైర్మన్ ఈశ్వరమ్మ పాఠశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి పత్తికొండ మహమ్మదీయ మస్జిద్‌లో ఘనంగా నిర్వహించారు.మస్జిద్ పెద్దలు మరియు మధిరేస పిల్లలు ఈ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. మహమ్మదీయ మస్జిద్ ప్రెసిడెంట్ శాబ్దిన్ నూర్ బాషా మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని భారతదేశంలో "జాతీయ విద్యా దినోత్సవం"గా జరుపుకుంటారు, ఎందుకంటే అతను స్వాతంత్ర్య భారతదేశం తొలి విద్యామంత్రిగా పనిచేశారు. దివ్య ఖురాన్‌పై భాష్యం రాశారని కొనియాడారు. మహ్మదీయ మస్జిద్ మౌలానా హాబీబుల్ల గారు, కమిటీ సభ్యులు సాబ్దిన్ మహబూబ్ బాషా, శాబ్దీన్ జాకీర్ హుస్సేన్,కొల్కర్ సద్దం,దొంగ్రి సద్దం ఆమన్,బిళల్ మస్జిద్ ప్రెసిడెంట్ ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్కగారిపేటలో కోటి సంతకాల సేకరణ

**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 11:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెళ్లకూరు మండలంలోని అక్కగారిపేట గ్రామంలో మంగళవారం పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా స్థానిక వైసీపీ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ల ఆదేశాలతో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆమె అన్నారు.అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి అక్కగారిపేట గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## మల్లమీద పల్లిలో పొలం పిలుస్తోంది




**గాండ్లపెంట, సూర్య వాస్తవం, నవంబర్ 11:** గాండ్లపెంట మండలంలోని మలమీద పల్లి గ్రామంలో ఈరోజు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ సనావుల్లా మాట్లాడుతూ రైతులకు వరి పంటల్లో వచ్చే దోమపోటు మరియు తెగుళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అదేవిధంగా వరికి ప్రత్యామ్నాయ విత్తనాలు అయినటువంటి ఉలవలు 80% సబ్సిడీతో రైతు సేవ కేంద్రంలో పంపిణీ కార్యక్రమం త్వరలో చేపడతామని తెలియజేశారు. రబి సీజన్ వేరుశనగ విత్తన పంపిణీ కోసం ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే పంపిణీ చేస్తామని తెలియజేయడమైనది. జిప్సం 195 రూపాయలు 50 కేజీల బ్యాగు అందుబాటులో ఉంది కాబట్టి రైతులందరూ ఖచ్చితంగా ఎకరాకు నాలుగు బస్తాలు జిప్సం వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏ డి ఏ సన్నావుల్లా, మండల వ్యవసాయ అధికారి షాదాబ్, బిఎస్ఏ మనోహర్, ఎంపీఈవో అశ్విని ,ఆత్మ ఎస్ఎంఎస్ మౌనిక మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

- రైతు దగ్గర డబ్బులు 35వేలు తీసుకుంటూ పట్టుబడిన డోన్ డిప్యూటీ తహశీల్దార్



**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంపై ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు ఓ రైతు పొలం సమస్య పరిష్కారానికి డోన్ డిప్యూటీ తహశీల్దార్ సునీల్ రాజు రూ.35,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. రైతు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసి దాచేశారు. లంచం తీసుకుంటుండగా సునీల్ రాజును రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ దాడులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పోలీస్ నిఘ నీడలో అనంత జిల్లా

- ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో హైఅలెర్ట్
- జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, నవంబర్ 11:** ఢిల్లీ పేలుళ్ల ఘటన నేపథ్యంలో జిల్లా అంతటా హైఅలెర్ట్ చేశారు అనంతపురం జిల్లా పోలీసులు. ఎక్కడిక్కడ అప్రమత్తమై విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఆలయాలు, రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, వాణిజ్య కేంద్రాలు, మరియు రద్దీ ప్రాంతాలు వంటి ప్రదేశాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో క్షుణ్ణంగా తనిఖీలు ముమ్మరం చేశారు.హోంగార్డులు, కానిస్టేబుళ్ల నుండీ డీఎస్పీల వరకు తనిఖీలలో పాల్గొని క్షుణ్ణంగా పరిశీలన చేశారు. రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫారాలు, బస్టాండ్లు, లాడ్జిలు, షాపింగ్ కేంద్రాలు, పార్సిల్ కార్యాలయాల వద్ద బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించారు.జిల్లా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు కట్టుదిట్టం చేశారు. అనుమానాస్పద వాహనాలు, వదిలివేయబడిన వస్తువులు, మరియు వ్యక్తుల కదలికలపై నిఘా వేసారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100/112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి.



# మంత్రి నిమ్మలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయశ్రీ



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 11:** పెళ్లకూరు మండలం సిరసనంబేడు వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణ శంకుస్థాపన చేయడం కోసం మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ లు ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు కు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ లు శాలువాలు కప్పి,సన్మానించి,స్వాగతం పలికారు.

# శ్రీబాగ్ ఒప్పందం మరచిపోవాలా?

## రాయలసీమ వాగ్దానాలు నెరవేరేది ఎలా ? డా. ముచ్చుకోట. సురేష్ బాబు

**అనంతపురం, సూర్య వాస్తవం, నవంబర్ 11:** తీరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల మధ్య సమన్వయంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన 1937 శ్రీబాగ్ ఒప్పందం మరోసారి రాజకీయ చర్చల కేంద్రంగా మారింది. ఒప్పందంలో పేర్కొన్న ప్రాంతీయ సమానాభివృద్ధి, నీటి ప్రాధాన్యం, విద్యా-పరిపాలన వికేంద్రీకరణ వంటి హామీలు పూర్తిగా అమలు కాలేదన్న భావన రాయలసీమలో మళ్లీ బలపడుతోంది. చారిత్రక నేపథ్యంతో ఘనమైన పాత్ర పోషించిన ఒప్పందం, ఈమధ్యకాలంలో మరుగున పడిపోతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కేంద్రం ఎక్కడ ఉండాలని విషయంపై తీరాంధ్ర%-%రాయలసీమ మధ్య విభేదాలు ఉద్భవించాయి. రాయలసీమ విద్యా వెనుకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకుని విశ్వవిద్యాలయం తమ ప్రాంతంలో ఉండాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. అయితే విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం వాల్టేర్ (విశాఖపట్నం)కు మార్చడం, రాయలసీమ కళాశాలలను తిరిగి మద్రాస్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉంచడం అక్కడ అసంతృప్తి పెంచింది. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రయోజనాలు కాపాడేందుకు రాయలసీమ మహాసభ (1934) వెలుగులోకి వచ్చింది. ఈ ఉద్రిక్తతల నడుమ 1937 నవంబర్ 16న చెన్నైలోని కాశినాధుని నాగేశ్వర రావు నివాసంలో రెండు ప్రాంతాల నాయకుల సమావేశం జరిగింది. శ్రీబాగ్ ఒప్పందం పేరుతో ఆమోదించిన ప్రధాన అంశాలు, రాయలసీమలో ఉన్నత విద్యా కేంద్రాల ఏర్పాటు, తుంగభద్ర, కృష్ణ, పెన్నా నదుల నీటి వినియోగంలో రాయలసీమ అవసరాలకు మొదటి ప్రాధాన్యం, శాసనసభ స్థానాలలో జిల్లాల వారీగా సమాన హోదా, రాజధాని, విశ్వవిద్యాలయం, హైకోర్టు వంటి ప్రధాన కేంద్రాలను ప్రాంతాల మధ్య విభజనరాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరువాత మార్పులు

1953లో కర్నూలును రాజధానిగా, గుంటూరును హైకోర్టు కేంద్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా, 1956లో తెలంగాణ విలీనంతో ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని, హైకోర్టు రెండూ హైదరాబాద్ కు మారాయి. ఈ పరిణామాలు రాయలసీమకు హామీలు కొనసాగుతాయా అన్న సందేహాలను మరింత పెంచాయి.



ప్రస్తుత పరిస్థితి: అసంతృప్తి, వెనుకబాటుతనం

విభజన (2014) తరువాత జిల్లా పునర్వ్యవస్థీకరణ, నీటి కేటాయింపులు, పరిశ్రమల స్థాపనలో రాయలసీమకు అంచనాలకు తగ్గ గుర్తింపు రాలేదన్న అభిప్రాయం బలపడింది. నీటి కొరత, ఎండబారిన వ్యవసాయం, అనంతపురం దేశంలోనే తీవ్రమైన కరువు ప్రభావిత జిల్లాల్లో ఒకటి. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తిగా ఫలించాలని ప్రజలు ఇంకా ఎదురుచూస్తున్నారు. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల కలయికగల రాయలసీమలో దాదాపు 13 ఏళ్లుగా తీవ్ర కరువు, తాగునీటి కొరత, పరిశ్రమల లేమి, నిరుద్యోగం తీవ్రమైన సమస్యలుగా కొనసాగుతున్నాయి. కడప స్టీల్ ప్లాంట్ వాయిదా పడటం ప్రాంత అభివృద్ధిని నిలిపివేసాయి. ఉద్యోగాల లేమితో పెద్దఎత్తున యువత బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలకు వలస వెళ్తోంది. కొండచరియల గ్రామాలు జనాభా తగ్గుదలని చూస్తున్నాయి. బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్‌ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. ప్రకటించిన 24,350 కోట్లలో 1,050 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. కడప స్టీల్ ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించాలి. రాయలసీమలో గ్రామీణ బ్యాంకు రాష్ట్ర కార్యాలయం, హైకోర్టు బెంచ్ పనులు త్వరిత గతిన ప్రారంభించాలి. పోలవరం ద్వారా క్రిష్ణా డెల్టాకు మళ్లించిన 45 టిఎంసి నీటిని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించాలి. నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ద్వారా నీటి పొందికకు కేంద్రం దగ్గర రాష్ట్రం బలంగా పట్టుబట్టాలి. కేఆర్ఎంబీ కార్యాలయాన్ని కర్నూలు లేదా నంద్యాల జిల్లాలో ఏర్పాటు చేయాలి.ఒకప్పుడు రత్నాలసీమగా పేరుపొందిన ఈ నేల, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రాళ్ళసీమగా మారింది. పరిశ్రమలు, ఉపాధి కొరత తీవ్రంగా నిరాశపరచింది. కియా మోటార్స్, తప్ప పెద్ద పరిశ్రమలు ఒక్కటీ రాలేదు, ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఉన్నాయి. యువత పెద్ద ఎత్తున హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు వలస వెళ్తున్నారు. చిన్నపాటి పరిశ్రమలు ప్రభుత్వ ప్రోత్సాహం లేక మూతపడుతున్నాయి. మౌలిక వసతుల లోపం ఎక్కువగా కనిపిస్తుంది. శీతల గిడ్డంగులు ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఆశించినంత లేకపోవడం. రహదారులు, నీటి నిల్వలు, కోల్డ్ స్టోరేజ్, మార్కెట్ లింకులు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నాయి. రాయలసీమ వెనుకబాటుతనానికి చారిత్రక పెట్టుబడి లోపం, నీటి కొరత, పరిశ్రమ అభివృద్ధి మందగమనమే ప్రధాన కారణాలు. శ్రీబఘ్ ఒప్పందం ఆత్మ ప్రాంతాల మధ్య సమాన అభివృద్ధి అని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రాంతం నిజంగా అభివృద్ధి చెందాలంటే నీటి నిర్వహణ, పరిశ్రమీకరణ, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలపై దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.

# పెండింగ్ కేసులు తగ్గించి.. రికవరీలు పెంచండి

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశం - రాయదుర్గం సీఐలకు ప్రశంసాపత్రాల ప్రదానం







**రాయదుర్గం, సూర్య వాస్తవం, నవంబర్ 11:** స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.... జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, POCSO, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 Cr.P.C కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ NBWs, NDPS కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులకు సూచించారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను కొనసాగించాలని... దొంగతనాల కేసుల్లో రికవరీలు పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా UI కేసులు తగ్గించుకోవాలన్నారు. త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జీషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. POCSO కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను CCTNSలో విధిగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగానికి ఆదేశించారు. SC/ST కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్‌లో చార్జిషీట్‌లను నిర్ణీత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (IRAD) ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచించారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, రాయదుర్గం పట్టించింది జయ నాయక్, ఎస్సై ప్రసాద్ తదితరులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ IPS , డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## యువతకు సొంత ఊర్లోనే ఉద్యోగ అవకాశాలు : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## సిబ్యాల గ్రామంలో 'పరిశ్రమలు - ఉపాధి కల్పన' వర్చువల్ కార్యక్రమం






**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 11:** సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా స్థానిక వనరులతో సంపదను సృష్టించే ప్రణాళికలు, ముందుచూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని..రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలలోని 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. జిల్లా నుండి ఈ కార్యక్రమానికి రాయచోటి మండలంలోని సిబ్యాల గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పెన్షన్లు, ఉచిత బియ్యం, అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలపై మాత్రమే దృష్టి సారించి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత మన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కేవలం సంక్షేమమే కాకుండా, అభివృద్ధిని కూడా చేసి చూపిస్తోందన్నారు. ప్రజలకు నిత్య అవసరాల కల్పనే కాకుండా, ఉద్యోగ కల్పన ద్వారా వారికి సాధికారత కల్పించడంపై దృష్టి సారించిందనీ తెలిపారు. మన నియోజకవర్గంలో మన రాయచోటిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ముఖ్యంగా మన బిడ్డల భవిష్యత్తు కోసమే మనం కష్టపడి పనిచేస్తున్నాం అన్నారు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒక మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ఏపీ ఐసీసీ తరఫున ఇండస్ట్రియల్ పార్కులు శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.రాబోయే తరానికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తామన్నారు. అందులో భాగంగానే ఉపాధి కల్పించాలంటే రాష్ట్రంలో పెట్టుబడులు రావాలన్నారు.పెట్టుబడులు వచ్చినప్పుడే ఇక్కడ ఫ్యాక్టరీలు ఐటీ కంపెనీలు వస్తాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష కోట్ల రూపాయలతో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకునిపోయే కూటమి ప్రభుత్వం ఇక్కడుందన్నారు. దానిలో భాగంగానే ఎన్నో కార్యక్రమాలు చెబుతున్నాం అన్నారు. ముఖ్యంగా ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అన్నారు. చాలా ప్రభుత్వాలు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాల రూపంలో పిల్లలను చదివించే కార్యక్రమాలు చేస్తున్నాయి కానీ ఉపాధి కల్పన పై దృష్టి సారించడం లేదని వారి తల్లిదండ్రులు అనుకుంటున్నారని అయితే కూటమి ప్రభుత్వం చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15000 నగదును అందించిందని తెలిపారు. చదువు పూర్తయిన వారందరికీ ఉద్యోగాలు కల్పన చేసినప్పుడే నిజంగా ఈ చదువుకు సార్థకత ఉంటుందనీ గట్టిగా మన ముఖ్యమంత్రి నమ్మారన్నారు. ఆ సార్థకత రావాలంటే కచ్చితంగా పెట్టుబడులు రావాలన్నారు మన ప్రాంతంలోనే.ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు ఇలాంటి పరిస్థితి వస్తేనే మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కాబట్టి ఈ లక్ష్యం కోసం చంద్రబాబునాయుడు గారు ఆలోచించి ప్రతి ఒక్క నియోజకవర్గంలో పెట్టుబడులు కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. గవర్నమెంట్ తరఫున భూములు ఇచ్చి మన ప్రాంతంలోనే ఫ్యాక్టరీలు,ఇండస్ట్రీస్ ప్రారంభమైతే ఇక్కడున్న ప్రజలకే ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆ లక్ష్యంతోనే మన ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. మన ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు ప్రారంభమైతే ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చునని స్థానిక అవసరాల నిమిత్తం ఎక్కడికో వెళ్ళకుండా ఇక్కడే తయారు చేసుకుని దాని ద్వారా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. బయటి ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడున్న మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. స్కూల్ విద్యార్థులు కూడా పరిశ్రమలు ఉపాధి వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి పిలవడం జరిగిందన్నారు. రైతులను ఈ ప్రభుత్వం ఎప్పటికీ విస్మరించదని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ యంత్రాంగం అందరం కలిసి దాదాపు 30 కోట్లతో నీటి కోసం ఖర్చుపెట్టి మా వంతుగా కృషి చేశాం అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జల్జీవన్ మిషన్ ద్వారా అందరికీ నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. మన నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 350 కోట్ల రూపాయలతో ఇంటింటికీ నీళ్ల ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ నుండి వ్యవసాయానికి సాగునీరు అందివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 ప్రదేశాల్లో పరిశ్రమల యూనిట్లు, ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. కొన్ని యూనిట్లు పూర్తయ్యి ప్రారంభం కాగా మరికొన్ని కొత్తగా ప్రారంభమయ్యాయన్నారు.50 కొత్త ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇవి రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలవనున్నాయన్నారు.విశాఖలో భారీ ఇన్వెస్టర్స్ మీట్ త్వరలోనే సిఐఐ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక పెద్ద ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనుందనీ తెలిపారు.దీనిలో లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గత ఏడాది నుంచే విస్తృత ప్రణాళికలతో ముందుకు సాగిందన్నారు.భూమి కేటాయింపు, రోడ్లు, విద్యుత్, నీరు, భూ సమీకరణ వంటి మౌలిక వసతుల ఏర్పాటుతో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించబడడం జరుగుతుందన్నారు..పరిశ్రమలు స్థాపించబడిన ప్రతి ప్రాంతంలోస్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూలీలు, మేస్త్రీలు, వ్యాపారులు అందరికీ లాభం,ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో చైతన్యం ఏర్పడేలా మారుతుందని చెప్పారు.

### యువతకు సొంత ఊర్లోనే ఉద్యోగాలు

ఇకపై రాష్ట్ర యువత దూర ప్రాంతాలకు వెళ్లకుండానే తమ సొంత జిల్లాల్లో ఉపాధి పొందగలరని చెప్పారు.గత నెలలో వైజాగ్‌లో గూగుల్ కంపెనీ రూ.1,30,000 కోట్లతో డేటా సెంటర్ స్థాపనకు ఒప్పందం కుదుర్చుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.ఇలాంటి పెట్టుబడులు రాకతో ఐటీ, టెక్నాలజీ రంగాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగనుందని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పారిశ్రామిక పురోగతి ఈరోజు జిల్లా పరిధిలోని సెట్టిగుంటపల్లి, తమ్మలపల్లి గ్రామాల్లో మూడు ఎంఎస్ఎంఈ పార్కుల శంకుస్థాపన జరిగిందన్నారు.వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు భవిష్యత్తులో ఈ జిల్లా రిన్యూవబుల్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ కేంద్రంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సహకరిస్తే ఈ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, ఏపిఐఐసి అధికారులు, పారిశ్రామిక వేత్తలు, సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి

- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, నవంబర్ 11 :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 11 మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందని, జిల్లాలోని కనేకల్, బొమ్మనహాల్, ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, ఎల్లనూరు, రాయదుర్గం, డి.హీరేహాల్ మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. పునరుత్పాదక ఇంధన జోన్ నుండి విద్యుత్తును తరలించడానికి అనంతపురం - కడప ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం చేయడం జరుగుతోందని, ఇందులో భూములు కోల్పోతున్న ప్రాంతానికి పరిహారం నిర్ణయించేందుకు సమావేశం నిర్వహించారు. ఎల్లనూరు, పుట్లూరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, తదితర మండలాల్లో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా ఉన్నాయని, రైతులు నష్టపోకుండా సరైన పరిహారం అందించేందుకు కంపెనీ ప్రతినిధులు, ఆయా మండలాలతో తహసీల్దారులు సమన్వయం చేసుకొని సర్వే చేసి నివేదిక అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ సురేష్, ఆయా మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# డైట్‌లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

- గుణాత్మక విద్యకు మార్గదర్శి మౌలానా అబుల్ కలాం ఆజాద్
- డీఈఓ సుబ్రహ్మణ్యం వెల్లడి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 11:** నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా అధిగమించేందుకు గుణాత్మక విద్య దోహదపడుతుందని, అటువంటి విద్యకు మార్గదర్శి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం డైట్ కేంద్రంలో జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదట మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి డిఈఓ అధ్యాపక బృందంతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశ భవిష్యత్తును రూపొందించడంలో, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. అందుకే దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వాలు చదువుకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, అందరూ విద్యను అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నాయన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం, దేశ ప్రగతి, వ్యక్తిగత అభివృద్ధిలో చదువు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడం జాతీయ విద్యా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలను సన్మానించిన వెంకటరమణారెడ్డి



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 11:** రాష్ట్ర మంత్రి నిమ్మల రామా నాయుడిని టిడిపి నేత కట్టా వెంకట రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. పెళ్లకూరు మండలంలోని ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కోసం మంగళవారం మంత్రి నిమ్మల రామానాయుడు నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మలను తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి శాలువా కప్పి సన్మానించారు.

# గుత్తిలో అక్షర ఆంధ్ర కార్యక్రమం




**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 11:** గుత్తి పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వయోజన విద్యా విభాగము వారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీ షనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ డిఆర్‌డిఏ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా సహ కారంతో గుత్తి మండలంలోని వయోజనులకు రాత్రిపూట వయోజనవిద్య ద్వారా నిరక్షరాస్య తను రూపుమాపుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కమిషనర్ బి.జబ్బార్ మియా శిక్షణ పొందుతున్న విద్యావాలంటీర్లను కోరారు. కార్యక్రమం ఉద్దేశ్యం, శిక్షణ, ప్రయోజనాలను వయోజన విద్య సూపర్‌వైజర్ శ్రీధర్, మెప్మా టి.యం.సి శ్రీనివాసరెడ్డి, మండల మహిళా సమాఖ్య రూరల్ ఏ.పి.యం అరుణ కుమారి, సి.ఓలు చంద్ర శేఖర్, షరీఫ్, సి.సిలు నాగరాజు, రామలింగం, మీనా, రంగనాయ కులు, మెప్మా ఆర్.పి లు, వి.ఓ.ఏలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 20న జరిగే మహాధర్నాలను జయప్రదం చేయండి

• సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** పత్తికొండ మండలం గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20 తేదీన తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్లో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో దస్తగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా హొసూరు గ్రామం దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా మద్దికేర మండలం బురుజుల గ్రామం దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి పత్తికొండ మద్దికేర గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ ముందు జరిగే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనేక గ్రామాల్లో సిసి రోడ్లు మంచినీటి సమస్య పత్తికొండ పట్టణం రోడ్లు విస్తరణ కార్యక్రమం చిరకాల వాంచ టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ వివిధ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన కార్యక్రమంలో ఈనెల 17 18 తేదీలలో జీపు జాత కార్యక్రమం ఉంటుందని గ్రామాల సమస్యలు అధ్యయనం చేసి 20వ తేదీన జరిగే ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నాను అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి, గోపాలు, సిఐటియు సెక్రెటరీ ఎం. రవిచంద్ర, ప్రజాసంగాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నరసన్న, భూజులు, పిఎన్ఎం నాయకులు కాశి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విష్ణువర్ధన్, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, జయప్రకాశ్ రెడ్డి, అల్లిపీర, హమాలి వర్కర్స్ నాయకులు చంద్ర,హుస్సేన్, మహిళ మండలి అధ్యక్షురాలు కృష్ణవేణి, ఐకెపి అధ్యక్షులు పురుషోత్తం, మద్దికేర సి ఐటియు సెక్రెటరీ రాముడు, ఆటో వర్కర్స్ నాయకులు అక్బర్, రైతు సంఘం నాయకులు కారప్ప, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

## తెలుగుదేశం ప్రభుత్వంలో కార్యకర్తలే అధినేతలు

## ఎమ్మెల్యే కోట్ల, డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వర యాదవ్






**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** డోన్ టిడిపి కార్యాలయంలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ క్లస్టర్, బూత్‌ల నూతన కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతన కమిటీ సభ్యులతో డోన్ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఉమ్మడి జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరయాదవ్, అబ్జర్వర్ కె.సి.హరిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్య ప్రకాశ్ రెడ్డి వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలాంటి వారుఅని, కార్య కర్తలే రాష్ట్రానికి అధినేతలు. కార్యకర్తలే పార్టీ కి బల మని, కష్టపడి గ్రామ అభివృద్ధికి, మండలం అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారపరమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని స్పష్టం చేశారు.పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతతో కమిటీసభ్యులు ప్రమాణ స్వీకారం చేయాలని కోరారు. బ్రహ్మర్శి పత్రీజీ ధ్యాన కేంద్రం వారు కర్నూలు రాజవిహార్ సర్కిల్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ శ్రీ కృష్ణ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీని డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ మానసికంగా, ఆరోగ్యంగా ప్రతి ఒక్కరూ ధ్యానం ద్వారా మరింత ఆరోగ్యవంతులుగా అవుతారని, కనీసం రోజుల్లో అర్ధగంటైనా ధ్యానం చేసి మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం ప్యాపిలీ మండలం బూరుగలలో జస్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ స్థాపించడం జరిగింది. ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం ఎమ్మెల్యే సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రారంభించి, మినరల్ వాటర్ ని గ్రామ ప్రజలకు అందజేయాలనే సంకల్పంతో లిజె. ఎస్.డబ్ల్యూ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నీటిని వృధా కాకుండా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బూరుగుల గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం







**ప్యాపిలి, సూర్య వాస్తవం, నవంబర్ 11:** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని బూరుగుల గ్రామ ప్రజల కోసం ఆధునిక సాంకేతికతతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి సదుపాయాలు అందుబాటులోకి రావడం ఆరోగ్య పరిరక్షణలో ఒక మైలురాయిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాల్యంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**కనేకల్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో మంగళవారం రోజున వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందుకుండా పోతుందని ఈ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్‌కు సన్మానం



**కనేకల్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్గా నియామకమైన యు ఆనంద్ ను టిడిపి నాయకులు శ్రేణులు ఘనంగా సన్మానించారు మంగళవారం కనేకల్ క్రాసింగ్ లోని ఆయన నివాసం వద్ద చేరుకున్న టిడిపి నాయకులు కేక్ కట్ చేసి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు రాష్ట్ర ప్రభుత్వం టిడిపికి ఆనంద్ చేసిన సేవలను గుర్తించి డైరెక్టర్గా నియమించడం హర్షనీయమని కొనియాడారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఆనంద్ కు పదవి అందించేందుకు కృషిచేసిన విప్ కాలువ శ్రీనివాసులకు, ప్రభుత్వానికి టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లాలేప్ప, చంద్రశేఖర్ గుప్త, బీటీ రమేష్, మాబు సాబ్, ఫక్రుద్దీన్, చాంద్ భాషా, హరి, వన్నూరు స్వామి, టిడిపి కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## పత్తికొండలో కోటి సంతకాల సేకరణ



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 11:** పత్తికొండ పట్టణంలోని స్థానిక బృందావన కాలనీ మరియు ప్రతిభ కాలేజీ కాలనీలలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ ,సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణ దాస్, రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీ రంగడు,సోమశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలనే సంకల్పంతో ప్రతిఇంటి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సంతకాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. “ప్రజా సేవే పథంగా తీసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది. రైతు, మహిళ, విద్యార్థి, వృద్ధుడు, కార్మికుడు ం ప్రతి వర్గాన్నీ ఆదుకోవడమే జగన్ మోహన్ రెడ్డి పాలన లక్ష్యం. ఆ సేవాభావమే జగన్ అన్నని ప్రజల మనసుల్లో అజరామరుడిగా నిలబెట్టింది,” అని పేర్కొన్నారు.కోటి సంతకాల సేకరణ ఉద్యమం ఆ ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసం ఇది మళ్లీ జగనన్న పాలనను సాక్షాత్కరిస్తుంది,” అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని ప్రజలతో ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్, టౌన్ ప్రెసిడెంట్, మైనారిటీ నాయకులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, బూత్ కమిటీలు నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థి మృతి



**గోరంట్ల, సూర్య వాస్తవం నవంబర్ 11:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు. గోరంట్ల మండలంలోని భూగానిపల్లి గ్రామానికి చెందిన రామ్ చరణ్ (17)అను యువకుడు గత ఏడవ తేదీన వాకింగ్‌కివెళ్లి ఇంటికి వెళుతుండగా హిందూపురం రోడ్డులోని జగన్ కాలనీ వద్ద గోరంట్ల నుండి ద్విచక్ర వాహనంలో పాలసముద్రం వైపు వెళ్తున్న చెన్రాయుడు అతని కుమారుడు ఇరువురు వెనకవైపు నుండి ద్విచక్ర వాహనంలో ఢీకొనడంతో రామ్‌చరణ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి, వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వైద్యుల సలహా మేరకు బెంగళూరుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుని తాత నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# 'గత వైభవం' విజువల్స్ అద్భుతం

## హీరో నాగార్జున



ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫాంటసీ డ్రామా 'గత వైభవం'. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న విడుదలకు సిద్ధమవుతోంది.
ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో, ఉత్తర అమెరికా, కెనడాలో విడుదల చేయనున్నారు.
మంగళవారం మేకర్స్ నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి హీరో నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ, 'నాకు గత జన్మల సినిమాలంటే చాలా ఇష్టం. నాన్న ఏయన్నార్ సినిమా 'మూగమనసులు'తో నాకు బాగా పరిచయం. నేను అదే ఇష్టంతో 'జానకి రాముడు' సినిమా చేశాను. రెండు సినిమాలు చాలా సూపర్ హిట్ అయ్యాయి. గత జన్మలు అనేది మన కల్చర్‌లో ఉండిపోయిన ఒక కథ. మనం చిన్నప్పుడు నుంచి వింటుంటాం. 'గత వైభవం' నాలుగు జనరేషన్ల కథ, ట్రైలర్ చూస్తుంటే ఎంత కష్టపడ్డారో తెలుస్తుంది. దుష్యంత్ స్క్రీన్ మీద ఫెంటాస్టిక్ గా కనిపిస్తున్నాడు. ఆషికా అద్భుతమైన నటి. ఈ సినిమా బాగా ఆడాలి. 'హనుమాన్' లాంటి సినిమాను అందించిన చైతన్య ఈ సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విజువల్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

## 'కాంత'లో కుమారిగా..



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. రానా, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టీజర్, ట్రైలర్, పాటలు అద్భుతమైన రెస్పాన్స్ తో మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 14న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే సినిమా విశేషాల్ని పంచుకున్నారు.
ఇది నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. కుమారిగా ఫుల్ పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ చేశాను. ఓ న్యూ కమ్మర్‌కి ఇలాంటి క్యారెక్టర్ దొరకడం అదృష్టం. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఈ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కోసం పాత తెలుగు, తమిళం సినిమాలు చూశాను. శ్రీదేవి, సావిత్రి నటన గమనించాను. వాటన్నిటినీ ఇన్స్పిరేషన్‌గా తీసుకుని కుమారిని కొత్తగా రీక్రియేట్ చేశాం.
డైరెక్టర్ సెల్వ చాలా టాలెంటెడ్. కుమారి క్యారెక్టర్‌ని ఆయన రాసుకున్న విధానం నన్ను ఆశ్చర్యపరిచింది. ఇప్పటివరకు నన్ను ఒక కమర్షియల్ పెర్ఫార్మర్ అన్నారు. ఈ సినిమా తర్వాత భాగ్యశ్రీని ఒక పర్ఫార్మర్ కూడా అంటారని ఆశిస్తున్నాను. ఈ సినిమా నాకు నటించే అవకాశాన్ని ఇచ్చింది.



# సాధన షురూ



## 14 నుంచి దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్

రెండో టెస్ట్ అరగంట ముందే ప్రారంభం
కోల్‌కతా: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) టైటిల్ విజేత దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్‌లో నిరాశపరిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సుదీర్ఘ ఫార్మాట్‌లో భారీ స్కోర్లు చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. దీంతో మంగళవారం ఉదయం సహచరుల కంటే ముందే నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌తో చెమటోడ్చాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కూడా బ్యాటింగ్ సాధన చేశాడు. బుమ్రా, సిరాజ్, కుల్దీప్, జడేజా, సుందర్ బౌలింగ్ ప్రాక్టీస్ చేయగా.. మిగిలిన వారు పిచ్ స్వభావాన్ని పరిశీలించారు. కరోనా తర్వాత ఈడెన్స్‌లో ఒక టెస్ట్ జరగడం ఇదే తొలిసారి. దాంతో.. అభిమానులు భారీగా స్టేడియానికి తరలివచ్చే అవకాశముంది. రెండో దఫా బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సౌరవ్ గంగూలీ మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాడు. తొలి టెస్టుకు మరో రెండు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్‌ను కోచ్ గంభీర్‌తో కలిసి గిల్ పరిశీలించాడు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో క్లీన్‌స్వీప్ తర్వాత మళ్లీ విజయాల బాట పట్టాలని టీమిండియా దృఢ సంకల్పంతో ఉంది. డబ్ల్యుటిసి తొలి పోరులో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసిన శుభ్‌మన్ గిల్ బృందం.. వెస్టిండీస్‌పై క్లీన్‌స్వీప్ చేసి డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెంబా బవుమా నేతృత్వంలోని పటిష్టమైన సఫారీల జట్టుకు చెక్ పెడితే సమీకరణాలు మారనున్నాయి. భారత్, దక్షిణాఫ్రికాల జట్ల మధ్య నవంబర్ 14న ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్టు ప్రారంభం కానుంది.

### గౌహతి టెస్ట్ అరగంట ముందే ప్రారంభం

గౌహతి వేదికగా జరిగే రెండో టెస్ట్ అరగంట ముందే ప్రారంభం కానుంది. ఈశాన్యప్రాంతమైన గౌహతిలో తొందరగా చీకటి పడనుంది. అందుకే.. మ్యాచ్ వేళల్లో మార్పులు చేశామనిబిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మంగళవారం తెలిపారు. అలాగే ఉదయం 11కే లంచ్ అంటే ఆటగాళ్లు కొంత అసౌక ర్యానికి గురవుతారని, ముందే టీ బ్రేక్‌ను ఇవ్వా లని నిర్ణయించామన్నారు. 'చలికాలం కాబట్టి ఈశా న్య ప్రాంతంలో సూర్యోదయం, సూర్యాస్తమయం త్వరగా జరుగుతాయి. సాయంత్రం నాలుగుకే చీకటి పడడం మొదలవుతుంది. కాబట్టి.. మ్యాచ్ వేళల్లో మార్పులు చేయాల్సివచ్చింది' అని సైకియా వెల్లడించాడు.

### 8:30 గంటలకే టాస్..

ఇప్పటివరకూ టి20లకు మాత్రమే వేదికైన గౌహతిలో టెస్ట్ జరగడం ఇదే తొలిసారి. నవంబర్ 22 శనివారం మ్యాచ్ అరగంట ముందుగానే ప్రారంభించనున్నారు. ఉదయం 8:30 గంటలకు టాస్ వేస్తారు. 9 గంటలకు తొలి బంతి పడుతుంది. ఆపై రెండు గంటలకు అంటే.. 11 గంటలకు టీ బ్రేక్ 20 నిమిషాలు ఇస్తారు. అనంతరం.. మధ్యాహ్నం1:20 గంటలకు భోజన విరామం ప్రకటిస్తారు. నలభై నిమిషాల బ్రేక్ తర్వాత ఆట తిరిగి మొదలవుతుంది. సాయంత్రం 4 గంటలకు ఆట ముగుస్తుంది.

## ఐశ్వరీ థోమర్‌కు రజతం



ప్రపంచ రికార్డు సమం
ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్
కైరో: ఐఎస్ఎస్ఎఫ్ ప్రపం చ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు అదరగొడు తున్నారు. మంగళవారం జరిగిన పురుషుల 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో ఐశ్వరీ థోమర్ రజత పతకంతో మెరిసాడు. ఈ క్రమం లో ప్రపంచ రికార్డు స్కోర్‌ను సమం చేశాడు. అర్హత రౌండ్‌లో ఐశ్వరీ థోమర్ రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరి.. ఆ స్థాయి ప్రదర్శనను ఫైనల్లోనూ కనబరిచాడు. చైనాకు చెందిన యుకున్ (467.1పాయింట్లు) స్వర్ణ పతకాన్ని ఖాయం చేసుకోగా.. ఐశ్వరీ థోమర్ 466.9పాయింట్లు రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించాడు. ఇక ఫ్రాన్స్‌కు చెందిన రోమన్ అప్రెరీ(454.8) కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నాడు. భారత్‌కే చెందిన నీరజ్ కుమార్ 432.6 పాయింట్లు ఐదోస్థానానికి పరిమితమయ్యాడు. 24ఏళ్ల ఐశ్వరీ థోమర్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో 597.40పాయింట్లతో ప్రపంచ రికార్డును సమం చేయగా నీరజ్ 592పాయింట్లతో పతక పోరుకు అర్హత సాధించాడు.

## ముఖ్యమంత్రి పర్యటనకు

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిన్నమండెం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం చిన్నమండెంలోని ఏఆర్ కల్యాణ మండపంలో విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. ఎస్పీ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి పర్యటన నేప థ్యంలో బందోబస్తు విధుల్లో ప్రతి ఒక్కరు అత్యంత అప్ర మత్తంగా ఉండాలి. రూట్ మ్యాప్, కాన్వాయ్ మార్గం, హెలిప్యాడ్, లబ్ది దారుల పక్కా గృహాలు, ప్రజావేదిక, పార్టీ క్యాడర్ మీటింగ్ ప్రాంతాల వద్ద కచ్చితమైన భద్రతా చర్యలు చేపట్టాలి” అని సూచించారు. పోలీసు అధికారులు, మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు, బాంబ్ స్క్వాడ్, మరియు పోలీసు జాగిలాల బృందాలు ఒకరితో ఒకరు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి. సీఎం భద్రతా బృందంతో కలిసి ఎస్పీ స్వయంగా కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్, పార్కింగ్, ప్రజా రవాణా సదుపాయాలపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమన్వయం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీలు శ్రీ యం. వెంకటాద్రి, కె.ప్రకాష్ బాబు, సీఎం సెక్యూరిటీ అధికారి ఎస్ఎస్ఎస్ వి. కృష్ణారావు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ఐపీఎస్, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టణ ఆరోగ్య కేంద్రాలను

# తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 11 :** అనంతపురం నగరంలోని నాయక్ నగర్, హమాలీ కాలనీ, అధిమూర్తి నగర్ లలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో అందించే వివిధ వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను, వైద్య కేంద్రాల్లో అందించే మందులను డి.యం.ఎచ్.ఓ పరిశీలించారు. అదేవిధంగా సిబ్బంది వివరాలను, వారి హాజరును పరిశీలించారు. ప్రతి వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఉదయం 9 నుండి 5 గంటల వరకు తప్పనిసరిగా ఉండి వైద్య సేవలు అందించాలని డి.యం.ఎచ్.ఓ ఆదేశించారు. అలాగే వైద్యాధికారులకు మరియు సిబ్బందికి వైద్య సేవలుకు సంబంధించి పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా తల్లి బిడ్డకు సంబంధించిన వైద్య సేవలను పక్కగా అందించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతి గర్భిణి స్త్రీకి మరియు పుట్టిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించాలని ఆదేశించారు. కాలానుగుణంగా వచ్చు వ్యాధులను నియంత్రించాలని, వైద్య కేంద్రంలో అందించే అన్ని వైద్య పరీక్షలు చేయాలని, ప్రజలకు అన్ని వ్యాధులకు సంబంధించి సంపూర్ణంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.



# టీడీపీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి నివాళి






**నెల్లూరు, సూర్య వాస్తవం, నవంబర్ 11:** నెల్లూరు నగరం లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు టిడిపి మైనార్టీ నాయ కులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహనీయులలో ఒకరు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చారని అన్నారు. ఆయన చేసిన సేవలను భారతదేశంలో గుర్తించి ఆయన పుట్టిన రోజును మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా , జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో ఖలీల్, పాషా మొహిద్దిన్, మౌలానా అబ్దుల్ అజీజ్, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి




**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 11:** పామిడిలో భారతదేశ విద్యా వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు కృషి చేసిన డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా మైనారిటీల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పామిడి లో ఈద్గా మసీదు దగ్గర ఉన్న డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో బి.కె. రహీం మాజీ ఎంపీటీసీ,సీపీఐ.కె.రహీం, టీడీపీ, రఫీ, మాలిక్, దాదాకలంధర్, కొండాపూర్ దాదా, బాషా, బాబా, హుస్సేన్ పీరా,ఖిల్లా జామియా కార్యదర్శి చన్నవరం జాకీర్, ముఫ్తీ రషీద్, మౌలానా ఇలియాస్,మౌలానా సాదిక్, హఫీజ్ రియాజ్, వైఎస్ఆర్ సి.పి.సలేహా, షేక్షా,పాపులు జీలన్, బాషా, ముస్లిం సోదరులు పాల్గున్నారు

## రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌కు సినీ నటుల సన్మానం



**గోరంట్ల,సూర్య వాస్తవం నవంబర్ 11:** శ్రీ సత్య సాయి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా సినీ నిర్మాత జిఎం సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోరంట్లలోని ఆయన స్వగృహంలో ప్రముఖ యూట్యూబర్, నటుడు షేక్‌షా, దర్శకుడు ప్రణీత్ సాయి, నటుడు గణేష్ తదితరులు కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు.





## పామిడిలో ఆంజనేయస్వామి గ్రామోత్సవం

**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 11:** పామిడి పట్టణంలోని అనఘాత్రే దత్తపాదుక క్షేత్ర దేవాలయం ఆవరణంలోని కార్యసిద్ధి అభయ ఆంజనేయస్వామి దీక్ష మాలాధరుల నేతృత్వంలో స్వామివారికి ప్రీతికరమైన కార్తీక మాసం మంగళవారం సప్తమిని పురస్కరించుకొని పామిడి పట్టణ పురవీధుల గుండా ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహన్ని నిష్టాగరిష్ట ఫలితంత్రులై భక్తిశ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహసీల్దార్ విధులకు ఆటంకం కలిగించిన యువకుడు



**గాండ్లపెంట, సూర్య వాస్తవం, నవంబర్ 11:** గాండ్లపెంట గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో మలమీద పల్లికి చెందిన రామాంజనేయులు ఆధార్ కార్డుపై అటెస్టెడ్ సిగ్నేచర్ కోసం వెళ్లి అక్కడ ఉన్నటువంటి తహసీల్దార్ సంతకం చేయమని కోరాడు. ఆయన ఒరిజినల్స్ ఉంటే సంతకం చేస్తానని చెప్పారు. అంతలోనే ఆ యువకుడు రహస్యంగా తన మొబైల్ నుండి జరిగిందంతా రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాడు. ఈ విషయంపై తహసిల్దార్ బాబురావు తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న సమయంలో రామాంజనేయులు అనే వ్యక్తి తనతో ఇష్టానుసారంగా మాట్లాడారని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకు వస్తే సంతకం చేస్తానని చెప్పినా వినకుండా వీడియో తీసి వైరల్ చేశాడు దీనిని తహసిల్దార్ బాబురావు తీవ్రంగా ఖండించాడు. తన విధులకు ఆటంకం కలిగించినందుకు రామాంజనేయులు అనే వ్యక్తికి తగిన చర్యలు తీసుకోవాలని బాబురావు కోరారు.

## జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన చైర్మన్‌కు సన్మానం

**గోరంట్ల, సూర్య వాస్తవం నవంబర్ 11:** శ్రీ సత్య సాయి జిల్లా జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన గోరంట్ల మోహన్ సురేష్‌కి గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మేదర శ్రీనివాసులు, డైరెక్టర్ పూల గంగాధర్, లక్ష్మీదేవి, ముంతాజ్,పార్వతి బాయి , అశోక్, అశ్వర్థ, భజంత్రి శంకర్, కాచర్ల హరీష్ , లక్ష్మీనరసు, కాటేపల్లి నరేష్, కుర్ర ఆంజనేయులు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854